ప్రజాజ్యోతి
# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 12 నవంబర్ 2025 | పేజీలు : 10



## జడ్చర్లలో కాన్వాయ్ చర్చ

“ఎమ్మెల్యే సాబ్ కా చరిష్మా దేఖో భాయ్!”

మిగతా 2లో







# రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోళ్లు జరగాలి

- కల్వకుర్తి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ
- పీఎం ధన్-ధాన్య పథకం అమలుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

మిగతా 7లో



వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

మిగతా 2లో



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించండి

- స్వయం సహాయక గ్రూపుల బ్యాంక్ అకౌంట్లు వారం రోజుల్లో ఓపెన్ చేయాలి
- రైతులకు తక్షణ సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు

## ప్రతి ఒక్కర హెచ్ఐవి ఎయిడ్స్ పైనా అవగాహన కలిగి ఉండాలి



గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 11: గద్వాల జిల్లా డిఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్య కిరణ్మయి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజ్ జోగులాంబ గద్వాల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో 2025 వ విద్యార్థులను ప్రతి ఒక్కరిని ఆటలలో ప్రోత్సహించండి వారిలో నైతిక విలువలు పెంపొందుతాయి అని ప్రోగ్రాం ఆఫీసర్ రాజ్ తెలియజేయడం జరిగిందిరాజు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రి హెచ్ఐవి ఎయిడ్స్ విభాగం వారు విద్యార్థులలో ఎయిడ్స్ పైన్నా అవగాహనా పెంపొందించుకోవాలన్నీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో పరుగు పోటీలో, క్విజ్ పోటీలో, గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ కాలేజ్ ఎం ఎల్.డి ప్రభుత్వ గవర్నమెంట్ కాలేజ్ శ్రీ విద్యా వోకేషనల్ కాలేజ్ లో జరిగిన ప్రోగ్రాం ఆటలు పెట్టడంతో విద్యార్థులకు ఆరోగ్యం నైతికవిలువలు,ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన, పెంపొందుతాయని అన్నారు.విద్యార్థుల విద్యార్థి దశ నుండి హెచ్ఐవి ఎయిడ్స్ పైనా ప్రతి ఒక్కరు అవగాహన్న పెంపొండించువాలన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులు రన్నింగ్ లో క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి వెయ్యి రూపాయలు,రెండవ బహుమతి ఐదు వందలు ఎవ్వడం జరిగింది.

హెచ్ఐవి అనేది ముఖ్యంగా నాలుగు విధాల ద్వారా వ్యాప్తి చెందుతుంది ఒకటి ఆ సురక్షిత లైంగిక సంపర్కం ద్వారా,రెండవ ది తల్లి నుంచి బిడ్డకు,మూడవది కలుషితమైన రక్త మారపిడి,నాలుగు సూదులు చిరంజీవిల ద్వారా వ్యాప్తి చెందును అని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.విద్యార్థులు మాదకద్రవ్యాలకు మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆరోగ్య శాఖ అధికారులు ప్రోగ్రాం ఆఫీసర్ రాజ్,సిటిసి కౌన్సిలర్ ఫరీద్,పిపిటిసి కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ బి అశోక్ కుమార్,స్టాఫ్ నర్స్ సుకన్య,ఉపాధ్యాయులు అంబేద్కర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీరాములు,జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడా నీ అండగా మేమున్నాం



గండీడ్, నవంబర్ 11(ప్రజా జ్యోతి) గండీడ్ మండలం కొవ్విమ్మరెడ్డి వల్లి గ్రామ యువకులు వ మా న వ త్వం చాటారు. గ్రామానికి చెందిన అశోక్ తల్లి శంకరమ్మ అకాల మరణం చెందడంతో అతడు తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన గ్రామ యువకులు అందరూ కలిసి 10000ల రూపాయలుసాయం చేసి ఎల్లప్పుడూ నీ వెంటే ఉంటామని బరసనిచ్చారు. ఈ కార్యక్రమంలో టైగర్ రవీంద్ర, శ్రీశైలం గౌడ్, బోయిని శ్రీనివాసులు, బోయినకుంట కేశవులు, తిరుపతయ్య, రాములు, శ్రీనివాసులు, గణేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించండి

**కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు**

**- రైతులకు తక్షణ సౌకర్యాలు కల్పించాలి**

**- స్వయం సహాయక గ్రూపుల బ్యాంక్ అకౌంట్లు వారం రోజుల్లో ఓపెన్ చేయాలి**

**మహబూబ్‌నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో ఇంకా ప్రారంభించని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీ.సీ. కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీఓలు, ఎంపీవోలు, డీఆర్డీఏ అధికారులు, ఏపీఎంలు, సీఓలు, సీసీలతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు, మహిళా శక్తి కార్యక్రమాలు, బ్యాంక్ లింకేజీ తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రంలో త్రాగు నీరు, టెంట్, బ్యానర్లు, కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించాలని తెలిపారు.

ఎంపీడీఓలు, తహశీల్దార్లు ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా, తేమ శాతం సరైనంత వచ్చిన వెంటనే కొనుగోలు చేసి మిల్లుకు పంపాలని ఆదేశించారు.మహిళా శక్తి కార్యక్రమం కింద కొత్త స్వయం సహాయక గ్రూపులు నవంబర్ 30లోగా ఏర్పాటు చేయాలని, ఏర్పాటైన గ్రూపులకు వారం రోజుల్లో బ్యాంక్ ఖాతాలు తెరవాలని సూచించారు. యూడిఐడి క్యాంపులు నిర్వహణలో స్లాట్ బుక్ చేసుకున్న వారికి షెడ్యూల్ ప్రకారం తేదీలను తెలియజేసి హాజరయ్యేలా చూడాలని ఏపీఎంలు, సీసీలను ఆదేశించారు.

అలాగే మహిళా శక్తి యూనిట్ల పెండింగ్ పనులను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఆర్‌డీఓ నర్సింహులు తదితర అధికారులు పాల్గొన్నారు.

**"అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరచాలి"**

**కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు**

**మహబూబ్ నగర్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సీడీపీ ఓలు, సూపర్వైజర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో అంగన్వాడీ మరియు పాఠశాలల్లో హాజరు అవుతున్న పిల్లల సంఖ్యపై స్పష్టత కలిగి ఉండాలని, గ్రామ స్థాయిలో సర్వే నిర్వహించి అర్హులైన పిల్లలందరినీ అంగన్వాడీ లేదా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. అలాగే బరువు తక్కువగా ఉన్న, పోషకాహార లోపం గల పిల్లలకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించి వారిని సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**మాగనూర్,( ప్రజా జ్యోతి) నవంబర్ 11 :** మాగనూర్ మండలంలోని పలు వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా అడివి సత్యారం గ్రామ పంచాయతీ పరిధిలో వరి కొనుగోలు కేంద్రానికి ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం విక్రయానికి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు.సెంటర్ లో గన్ని బ్యాగ్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా 15 వేల బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు.అనంతరం అమ్మపల్లి, వడ్వాట్, పంచాయతీ పరిధిలోని పిఎసిఎస్ ,ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఈ వారం రోజుల్లో హార్వెస్టింగ్ ఎంత ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 1776 ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడం జరిగిందని సిబ్బంది చెప్పారు. సెంటర్లలో ప్యాడీ మాయిచ్చర్ క్లీనర్ లేకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అన్ని సెంటర్లలో తప్పనిసరిగా వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, కొనుగోళ్లకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, సంబంధిత అధికారులకు సూచించారు.సన్న రకం బియ్యం బస్తాలపై ఎస్ అని రాయాలన్నారు. అలాగే సంచులలో ధ్యానం నింపిన తర్వాత ఎర్ర దారంతో సంచులను కుట్టించాలని ఆమె సూచించారు. కాగా అడవి సత్యారం గ్రామానికి అదనంగా మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అక్కడి రైతులు కలెక్టర్ ను కోరగా స్పందించిన కలెక్టర్ మరో కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలని అదనపు కలెక్టర్ శ్రీను కు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాగనూర్ ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు సంబంధిత అధికారులతో పాటు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో కాన్వాయ్ చర్చ

## "ఎమ్మెల్యే సాబ్ కా చరిష్మా దేఖో భాయ్!"

**జడ్చర్ల, నవంబర్ 11, ప్రజా జ్యోతి** జడ్చర్ల రాజకీయ వాతావరణంలో ఇటీవల రెండు సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు బీఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు అభిమన్యు రెడ్డి ఓ పెళ్లి వేడుకకు భారీ కాన్వాయ్‌తో హాజరై యువతను ఆకట్టుకోగా, మరోవైపు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నవాబుపేట అధికారిక కార్యక్రమాలకు వెళు_న్న సమయంలో 30కి పైగా వాహనాల కాన్వాయ్ ప్రజల్లో ఆసక్తి రేకెత్తించింది. అభిమన్యు రెడ్డి ప్రదర్శనలో యువత ఉత్సాహం, సామాజిక సంబంధాల పట్ల చిత్తశుద్ధి స్పష్టంగా కనిపించిందని స్థానికులు చెబుతున్నారు. ఆయన తన వ్యక్తిత్వంతో, ప్రజలతో కలిసిపోవడంలో చూపుతున్న చురుకుదనం పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. "పార్టీకి కొత్త శక్తి, కొత్త తరం నాయకత్వం అభిమన్యు ద్వారా కనిపిస్తోంది" అని బీఆర్‌ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. మరోవైపు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి విషయంలో ప్రజాభిప్రాయం రెండుగా విడిపోయిందని, కొందరు ఆయన అధికార దర్పం కాకుండా ప్రజా ప్రతినిధిగా చిత్తశుద్ధితో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారని అంటుంటే, మరికొందరు మాత్రం భారీ కాన్వాయ్‌లు ప్రజాసేవకు "సూచీ" కాకూడదని వ్యాఖ్యానిస్తున్నారు. అయినప్పటికీ, ఆయన మద్దతుదారులు "అభివృద్ధి పథకాలే మా తోడుగా నడుస్తున్నాయి, అవే మా పనితనానికి నిదర్శనం" అని నొక్కి చెబుతున్నారు. మొత్తానికి, జడ్చర్లలో ప్రస్తుతం "ఎమ్మెల్యే సాబ్ కా చరిష్మా దేఖో భాయ్!" అంటూ ప్రజల్లో చర్చ నడుస్తుండగా, అభిమన్యు రెడ్డి యొక్క ప్రజాకర్షణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి యొక్క అధికార ప్రభావం ం రెండు విభిన్న శైలి లు స్థానిక రాజకీయ రంగంలో కొత్త చర్చకు దారితీశాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## టోల్ ఫ్రీ నంబర్ల పై అవగాహన చేపట్టిన మహిళ సాధికారత కేంద్రం



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం విభాగం వారు అమరచింత మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం టోల్ ఫ్రీ నంబర్లు వాటి ఉపయోగాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్సియల్ లిటరసీ సుమ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, వయో వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567, సైబర్ నేరాలకు 1930, మత్తు పదార్థాలకు 1908 మరియు 100, 108, 112 నంబర్ల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా మత్తు పదార్థాలకు బానిస అవడం వల్ల కలిగే నష్టాలు, మొబైల్ ఫోన్లు వాడడం వల్ల కలిగే నష్టాల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సుమ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయిలీల, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశంపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



రేవల్లి, నవంబర్ 11(ప్రజాజ్యోతి). రేవల్లి మండలం కేంద్రం లో మంగళవారం ఖరీఫ్(వానకాలం) (2025-26)వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ) ఆధ్వర్యంలో ఉమ్మడి రేవల్లి, గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్య శీలా రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు ప్రారంభించారు. ఇన్చార్జి సత్య శిలారెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగపర్చు కోవాల్సిందిగా కోరారు,ఈ కార్యక్రమంలో రేవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 13న మహబూబ్ నగర్ లో జాబ్ మేళా

మహబూబ్ నగర్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఈ నెల 13న నాలుగు ప్రైవేటు రంగ సంస్థల్లో 150 పోస్టుల భర్తీకి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మైత్రి ప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించబడుతోందని తెలిపారు. ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగం చేయుటకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, ఉత్తీర్ణులైన వారు సర్టిఫికెట్లతో రావాలని వయోపరిమితి 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. నిరుద్యోగ అభ్యర్థులు సర్టిఫికెట్లు , ఆధార్ కార్డ్ బయోడేటా ఫారంతో జాబ్ మేళా" కు హాజరు కావాలని కోరారు. జిల్లా ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్, పిల్లలమర్రి రోడ్డు, మహబూబ్ నగర్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వివిధ పోస్టులకు నెలకు రూ.10,000/- నుండి రూ.20,000 /- వరకు జీతం చెల్లించి సాగుతుందని తెలిపారు. వివరాల కోసం 9948568830, 8919380410.

# డ్రీమ్ ఆఫ్ టీం ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య

## ఎం ఈ ఓ ప్రకాష్



అడ్డాకుల. నవంబర్ 11( ప్రజా జ్యోతి) డ్రీమ్ ఆఫ్ టీం ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అడ్డాకుల ఎంఈఓ ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పొన్నకల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన డ్రీమ్ ఆఫ్ టీం ప్రోగ్రాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో గుణాత్మకమైన విద్యా అందించడం కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమం అద్భుతమైనదని కొనియాడారు. పాఠశాల సమయం అయిపోయిన తర్వాత అదనంగా ఒక గంట సమయాన్ని కేటాయించి విద్యార్థులలో రీడింగ్ ప్రోగ్రాం నిర్వహించడం అభినందనీయమని, ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రాథమిక పాఠశాల పొన్నకల్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో నాణ్యమైన విద్యతోపాటు విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్ పాషా మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీ జాతీయ విద్యా దినోత్సవం నుండి ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం వరకు 80 రోజులపాటు నిర్ణయించి వెనుకబడిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించుటకు ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ 170 మంది విద్యార్థులతో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించడం, ఇంగ్లీషులో ప్రోత్సహించడం కోసం గణిత సమాఖ్యల సాధన కోసం అంకితభావంతో ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులలో 100 శాతం భాషాభివృద్ధి నైపుణ్యాలు పెంపొందించడం, గణిత సామర్థ్యాలు సాధించడం కోసం పాఠశాల ఉపాధ్యాయ బృందమే ఒక ప్రోగ్రామ్ ను తయారు చేసుకొని నిర్వహించడం జరుగుతుందని, ఇది విజయవంతం చేయుటకు పాఠశాల ఉపాధ్యాయ బృందం శాయశక్తుల కృషి చేస్తుందని, ఇది జిల్లాలోని అన్ని పాఠశాలలకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకం కావాలని కోరారు. ప్రతిరోజు ఒక గంట అదనపు సమయం కేటాయించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం కోసం ఉపాధ్యాయులు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, స్ట్రాంగ్ టీచర్ రాఘవ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్, బి.టి. ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు స్వాతి, దొరబాబు, ఆసిఫ్ ఖాన్, రవి నాయక్, అంగన్వాడి టీచర్లు సరిత, అమ్రిన్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# "మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి డైరెక్టర్లు అధికారులు

**-వెల్లటూర్ గ్రామంలో రెండవ మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి డి.ఎం చంద్రమౌళి గారి దృష్టికి తీసుకువెళ్లారు డి.ఎం గారు సానుకూలంగా స్పందించారు**







చిన్నంబావి నవంబర్ 11 (ప్రజా జ్యోతి) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మార్క్ పెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహ రెడ్డి మార్క్ పేడ్ ప్రతినిధి డి ఎం, చంద్రమౌళి యువరాజ్ అధికారులు డైరెక్టర్లు కలిసి ప్రారంభించారుసింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం క్వింటాల్ మొక్క జొన్న కు రూ. 2400 గిట్టుబాటు ధర చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించాలని సూచించారు అలాగే ఎకరాకు 25 క్వింటాల్ మాత్రమే కొనుగోలు చేస్తామని తెలిపారు రైతులు మొక్క జొన్న పంట ను 14 శాతం తేమ మించకుండా అర బెట్టి తీసుకురావాలని సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు 20 రోజుల్లో లోపే డబ్బులు మీ ఖాతాలో పొందుతారని తెలిపారు. అలాగే వెల్లటూర్ గ్రామంలో రెండవ కొనుగోలు కేంద్రం అవసరమని సింగిల్ విండో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా రెండవ కొనుగోలు కేంద్రం ఏర్పాటు తప్పనిసరని, అనుమతులు త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనపై డి ఎం చంద్రమౌళి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అనంతరం ఈ కేంద్రానికి వచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి మార్క్ పేడ్ ప్రతినిధి డి.ఎం చంద్రమౌళి యువరాజ్ డైరెక్టర్లు వెల్లటూర్ శ్రీకాంత్ రెడ్డి దేగ శేఖర్ యాదవ్, సీఈఓ నాగరాజు యాదవ్ సొసైటీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కే.రమేష్ ఎన్నిక



నాగర్ కర్నూల్ (టౌన్) : నవంబర్ 11 ప్రజా జ్యోతి రాష్ట్రోపాధ్యాయ సంఘం 79 వ, వార్షిక కౌన్సిల్ సమావేశం రాష్ట్ర భవనం హైదరాబాద్ లో జరిగిన ఎన్నికలలో నాగర్ కర్నూల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుడిపల్లి లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే.రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. రమేష్ మాట్లాడుతు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు, పి.ఆర్.సి అమలు, సి.పి.యస్ రద్దు, రిటైర్డ్ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.రమేష్ ఎన్నిక పట్ల నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్త శ్రీధర్ రావు,మురళి, బాలస్వామి, మధుసూదన్ రెడ్డి, సురేష్ బాబు, సత్యనారాయణ, ఈశ్వర్, శ్రీనివాసచారి, నరసింహ, హనుమంతు, శేఖర్, కార్తీక్,శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.



## గచ్చుబావి శుభ్రత కోసం యువత

కల్వకుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): పట్టణంలోని శతాబ్దాల చరిత్ర గలిగిన గచ్చుబావి చాలాకాలంగా పాడుబడి ఉంది పూర్తిగా మట్టితో కూరుకుపోయి చెత్తాచెదారంతో శిథిలావస్థలో గత వైభవం కోల్పోయి దీనావస్థలో ఉన్న గచ్చిబావికి పూర్వవైభవం తెచ్చే దిశగా పాటుపడాలని స్థానిక యువకులు సంకల్పించారు అందులో భాగంగా ఈరోజు వివిధ హిందూ సంఘాలు స్థానిక యువజన సంఘాలతో సమావేశం ఏర్పరచుకొని రేపటి నుండి అంటే బుధవారం ఉదయం 6-7 నుండి ప్రతిరోజు ఒక గంట కేటాయించి స్వచ్ఛందంగా గచ్చుబావిని శుభ్రపరచుకోవాలని నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమానికి స్థానిక యువతీ యువకులు పట్టణ పుర ప్రముఖులు అందరు కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని గచ్చు బావి అభివృద్ధి కమిటీ వారు కోరుతున్నారు.

## గోవర్ధనగిరి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలంటూ సింగిల్ విండో చైర్మన్‌కు రైతుల వినతి



చిన్నంబావి నవంబర్ 11(ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలం ఉమ్మడి మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కొప్పునూర్ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం అందించారు. రైతులు వరి ధాన్యం అమ్ముకోవడానికి ఇబ్బంది పట్టుతున్నారని తెలిపారు గత రెండు సంవత్సరాల నుండి మా గ్రామంలో మహిళ సమైక్య ద్వారానే వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి రైతులు వరి ధాన్యం అమ్ముకోవడానికి రెండు సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారని సింగిల్ విండో ఆధ్వర్యంలో అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయడం లేదు అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలం సీజన్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రైతులు పడుతున్నా ఇబ్బందులను తొలగించాలని తెలిపారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు








నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 11 (ప్రజా జ్యోతి) నారాయణ పేట జిల్లా కేంద్రంలోని యాద్గిర్ రోడ్ మార్గంలో గల తెలంగాణ మైనార్టీ కళాశాల లో మంగళ వారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ. రషీద్ హాజరై మాట్లాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులని, గాంధేయ వాది, భారత స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించాడని, స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రి అని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. హిందూ-ముస్లిం ఐక్యతకు కృషి చేసిన లౌకికవాది, దేశ ఐక్యతకు అంకితభావంతో పనిచేసిన మహానుభావుడన్నారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో ముఖ్యంగా ముస్లిం మైనారిటీ పిల్లలకు విద్యఅందేలా ప్రయత్నాలు కొనసాగించాలని, బాలురతో పాటు బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం కోసం అమలు చేస్తున్న మైనారిటీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ అందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వ వద్దని చెప్పారు. ఇంటర్ రెండేళ్లు విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు కు బాటలు వేసుకున్నట్లే అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ మాట్లాడుతూ.. 2020 లో కేవలం 12 మంది విద్యార్థులతో ప్రారంభమైన మైనార్టీ కళాశాల ఇప్పుడు 134 మందితో కొనసాగుతోందని తెలిపారు. ప్రతి ఏటా వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఐ ఐ టి, నీట్ లలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని చెప్పారు. తల్లి తండ్రులు తమ పిల్లలను కళాశాలకు తీసుకు వస్తే వారిని చక్కదిద్దే బాధ్యత తమది అన్నారు. కళాశాలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేశామని, తల్లిదండ్రులు ఆ గ్రూపులో ఎలాంటి సమస్యలున్నా ఒక మెసేజ్ పెట్టినా చాలు తాము చూసుకుంటాం అని, మెసేజ్ పెట్టడానికి రాని తల్లిదండ్రులు వాయిస్ మెసేజ్ పెట్టినా తాము సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రిన్సిపల్ భరోసా కల్పించారు. రాయిలాంటి విద్యార్థిని మంచి శిల్పంగా తయారు చేసే బాధ్యత తమది అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో ..**

మహబూబ్ నగర్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యావ్యవస్థలో చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అబుల్ కలామ్ అజాద్ ప్రవేశ పెట్టిన విద్యా రంగ సంస్కరణలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఎన్నో విద్యా సంస్థల రూపకల్పనకు తన వంతు పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్,



డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ, నాయకులు సాయిబాబా, పీర్ సాదిక్. బాలస్వామి. రాకేష్ పటేల్, ఖాదర్, పక్రు. నూరుల్ హసన్, అలీమ్, యాదయ్య, అంతయ్య, మోయీజ్, అలీ పాల్గొన్నారు.

కొల్లాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి. పట్టణ కేంద్రం పిజి సెంటర్ పాలమూరు విశ్వవిద్యాలయంలో డా మౌలానా అబ్బుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా మార్క్ పోలోనీయస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. డా మౌలానా అబ్బుల్ కలాం ఆజాద్ ఆశయాలు లక్ష్యాలు చేరుకున్న విధంగా విద్యార్థులు అధ్యాపకులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు బోధనేతర సిబంది విద్యార్థులు ఉన్నారు.

కల్వకుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : విద్యార్థులకు విద్య తో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల జూనియర్ బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ చంద్రకళ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీ వెల్ఫేర్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృగి ఆనంద్ కుమార్ హాజరై అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

# హాస్టల్ స్టాఫ్ రూమును పరిశీలించిన మండల విద్య అధికారి

కొల్లాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి.కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామం టీ డబ్ల్యు ఎస్ గర్ల్స్ హాస్టల్ స్టాఫ్ రూములను మండల విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ అక్కడి స్టోర్ రూమ్ను చూసి అపరి శుభ్రంగా ఉండడం వలన హెడ్మాస్టర్ కు వార్డెన్ ఎక్కడ అని అడిగి ఫోన్ ద్వారా పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు మరో ఒకసారి అపరిశుభ్రంగా కనబడుటైతే చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్ను హెచ్చరించారు స్టోర్ రూమ్ లో ఉన్న ప్రతి వస్తువులను పరిశీలించి ఎక్స్ పైడ్ డేట్ తో ఉన్నట్లయితే వాటిని వాడకూడదని అక్కడ ఉన్న స్టాక్ రిజిస్టర్ డెలివైజ్ రిజిస్టర్ ను చెక్ చేశారు. పదవ తరగతి విద్యార్థులను పిలుచుకొని అన్ని సబ్జెక్టుల్లో సిలబస్ విద్యార్థులను అడిగారు 1 రాసిన పరీక్ష ప్రశ్న పత్రాలను పరిశీలించి విద్యార్థినీలకు ఇంకా ఎక్కువగా మార్పు సంపాదించాలని వంటగదిని విద్యార్థులు భోంచేసే హాలునుచేతులు కడుక్కునే వాష్ బేసిన్ వంటవారిని పరిశుభ్రమైన ఆహారము పెట్టాలని మెనూకు తగిన విధంగా వంటలు వండాలని సూచించారు.



## సోమ భాస్కర్ గౌడ్ జన్మదిన సందర్భంగా బర్త్ డే గ్రీటింగ్ పంపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ.



కొల్లాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి. బిజెపి నాయకులు సోమ భాస్కర్ గౌడ్ జన్మదిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బర్త్ డే గ్రీటింగ్ పంపినందుకు సోమ భాస్కర్ గౌడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ కి ధన్యవాదాలు తెలియజేశారు.కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సోమ భాస్కర్ గౌడ్ జన్మదిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బర్త్ డే గ్రీటింగ్ శుభాకాంక్షలను ఈరోజు మంగళవారం పంపడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ అన్ని వర్గాలను సమానంగా చూసే మహోన్నత వ్యక్తి ఆయన అని అన్నారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా కూడా గ్రీటింగ్ పంపితన ఔజత్యాన్నిచాటు కోవడం జరిగిందని సోమ భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## కొల్లాపూర్ పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో అరుదైన శాస్త్ర చికిత్సలు



కొల్లాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి. పట్టణంలో పేద ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో వైద్య నిపుణులు రెడ్డి దిలీప్ కుమార్ ఆయన సతీమణి ప్రోత్సాహంతో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఉద్దేశంతో ప్రైవేట్ ఆస్పత్రిలో నెలకొల్పారు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో రోగులకు మెరుగైన వైద్యశాల సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో మమత హాస్పిటల్ ను నెలకొల్పడం జరిగింది ఇక్కడ ఇప్పటివరకు మెరుగైన వైద్య సౌకర్యం ఇతర ప్రాంతాల కంటే మెరుగ్గా కొల్లాపూర్ ప్రజలకు అందించాలని ఉద్దేశంతో పలు శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని వైద్య నిపుణులు డాక్టర్ దిలీప్ కుమార్ తెలియజేశారు కొల్లాపూర్ పట్టణంలో మంగళవారం ఓ రోగి కి సంబంధించిన కాలును తొలగించడం జరిగిందని ఆయన వివరించారు కాళ్లు బుగ్గలతో ఉండటం వల్లనే జాంగ్రీన్ బొమ్మలతో కాలు మెత్తగా.ఉండడంతో వాటిని రోగి యొక్క అనుమతితోనే తొలగించినట్లు ఆయన తెలియజేశారు తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కొల్లాపూర్ పట్టణంలో మెరుగైన వైద్య సౌకర్యం ప్రజలకు అందించాలని ఉద్దేశంతోనే ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు.

## పేకాట స్థావరంపై దాడి..

మాగనూర్, నవంబర్ 11(ప్రజా జ్యోతి) మాగనూర్ మండలంలోని నేరడగం గ్రామ శివారులో నమ్మదగిన వ్యక్తుల సమాచారంతో ఎస్సై పోలీస్ సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేయగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుంటే పట్టుకొన్ని వారి నుండి 6 సెల్ ఫోన్లు 4200 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు..

# శోభాయానంగా కార్తీక కోటి దీపోత్సవం

### దీప కాంతులతో మెరిసిన వెంకన్న ఆలయం

నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 21 ప్రజా జ్యోతితోటపల్లి సుబ్రహ్మణ్యం శర్మ స్ఫూర్తితో పాలెం గ్రామంలో శ్రీ అలవేల్మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆధ్యాత్మిక సాంస్కృతిక సాహితీ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగయి.అందులో భాగంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో ప్రదోషకాలం మొదలుకొని రాత్రి వరకు కోటి దీపోత్సవాన్ని ఆధ్యాత్మిక వక్త నల్లన్ చక్రవర్తిచే కార్తీక దీప విశిష్టతను దీపారాధన విశిష్టతను వివరించారు.దీపారాధనలో మాజీ ధర్మకర్తలు భక్తులు,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు. మహిళలు పాల్గొన్నారు.దీప ప్రజ్వలన సామాగ్రినిదాతల సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. దీపారాధన అనంతరం స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని భక్తులందరికీ వితరణచేశామని చైర్మన్ మనుసాని



విష్ణుమూర్తి, కార్యనిర్వ హణాధికారి సీ.హెచ్.రంగారావు లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

### రామాలయంలో కార్తీక దీపారాధన పూజలు

నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 11 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోనిశ్ సీతారామస్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతిరోజు పరమశివునికి అభిషేక పూజలు భక్తులచే సామూహిక కార్తిక దీపారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు



కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం,ప్రదోష సమయంలో అభిషేకాలు,సాయంత్రం 6 గంటలకు సామూహిక కార్తీకదీపారాధన, ఆకాశా దీపోత్సవం, అనంతరం విష్ణు సహస్రనామ పారాయణ పఠనం జరుగుతుందని, ప్రత్యేకంగా 7 గంటల నుండి 9 గంటల వరకు వక్తలు సుందరకాండ ప్రసంగం చేస్తున్నారని,అధిక సంఖ్యలో పాల్గొనాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, విజయ్ కుమార్, మన్యపు రెడ్డి,పుల్లయ్య,స్వామి, రమాదేవి ,కుమార, వెంకటరెడ్డి, కరుణశ్రీ, భక్తులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం

నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 11 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలో నాలుగో రోజు కంటి వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరంలో అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయం చెన్నై సౌజన్యంతో కంటి వైద్య శిబిరం కొనసాగుతున్న విషయం విధితమే. అంతకుముందు అనుష ప్రాజెక్ట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి అండపల్లి రామకృష్ణారెడ్డి సోదరులు హాజరై, కంటి శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు



మాట్లాడుతూ లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసులు, గిరిజనులు, దళిత సమాజం, కంటి చూపుతో బాధపడుతూ కంటి చూపుకు వైద్య శిబిరాన్ని కంటి శు క్లాలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట నియోజకవర్గం ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి ఉచిత కంటి శిబిరాలు ఏర్పాటు చేసినందుకు నియోజకవర్గ ప్రజలు మాచారం శ్రీమంతుడు జలంధర్ రెడ్డికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా నాలుగో రోజు ఉచిత కంటి శిబిరంలో 141 మంది కంటి చికిత్స చేయించుకోగా అందులో 15 మందికి ఆపరేషన్లకు సెలెక్ట్ అయ్యారని శంకర నేత్రాలయ చెన్నై వారు బృందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాచారం గ్రామ నాయకుడు రేనయ్య అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అందుబాటులో ఉన్న మిల్లులకు పత్తి కొనుగోలు పర్మిషన్ ఇవ్వాలి

కల్వకుర్తి, నవంబర్ 11 ( ప్రజా జ్యోతి ) : రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకుండా వారికి అనుకూలంగా అందుబాటులో ఉన్న పత్తి మిల్లులకు పర్మిషన్లు ఇవ్వాలని పత్తి మిల్లు యజమానులు, రైతులు కోరారు మంగళవారం కల్వకుర్తి మండల మార్చాల గ్రామ పరిధిలో గల జిన్నింగ్ మిల్లులో జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అకాల భారీవర్షాల నేపథ్యంలో వందల ఎకరాల్లో పత్తి పంట నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన పంటను అమ్ముకుందామంటే ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలలో ఎకరాకు 7 క్వింటాలకు మించి కొనడం లేదని అదేవిధంగా అకాల భారీ వర్షాల



కారణంతో పత్తిలో తేమశాతం పెరగడం, పత్తి రంగు మారడం జరుగుతోందని అన్నారు. అట్టి పత్తిని ఆరబెట్టుకొని తీసుకొని రావాలని సూచిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. రైతులు ఇలాంటి ఇబ్బంది పడకుండా త్వరగా అమ్ముకుంటారని అన్నారు. ప్రభుత్వం ఎల్ వన్, ఎల్ టు.. విధానాన్ని పూర్తిగా తీసివేయాలని కోరుతున్నారు. ఈ విధానంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొన్ని మిల్లులకు మాత్రమే పర్మిషన్ ఇవ్వడంతో రైతులు పత్తిని అమ్ముకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుందని దీంతో రోడ్డు ప్రమాదాలకు కూడా గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ఎకరాకు 7క్వింటాలకు మించి కొనడం లేదని, ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు అవగాహన లేక దళారులను నమ్మి మోసపోతున్నారని తెలిపారు. కావున రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతులు పండించిన పంటను అందుబాటులో ఉన్న మిల్లులకు తరలించి అమ్ముకునే విధంగా పర్మిషన్ ఇవ్వాలని సంబంధిత అధికారులను రైతులు, నాగర్ కర్నూల్ జిల్లా జిన్నింగ్ మిల్ అసోసియేషన్ ఉపాధ్యాక్షుడు నాగ్గల వెంకటేశ్వర్లు, జిన్నింగ్ మిలు యాజమాన్యులు వంశీ, రవి, లక్ష్మయ్య, కోరుతున్నారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ ఫౌండేషన్ డే వేడుకలు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): యూనియన్ బ్యాంక్ మొదలై నవంబర్ 11 మంగళవారం నాటికి 107 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ మఖ్తల్ బ్రాంచ్ ను బెలూన్స్ తో ముస్తాబు చేసి యూనియన్ బ్యాంకు 107వ ఫౌండేషన్ వేడుకలను యూనియన్ బ్యాంకు మఖ్తల్ బ్రాంచ్ సిబ్బంది బ్యాంకు ఖాతాదారులతో కలిసి కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సందీప్ మాట్లాడుతూ బ్యాంకు సేవలు అందరూ సద్వినియోగ పరచుకోవాలని బ్యాంకు అభ్యున్నతికి తాను ఎంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రైతులు బ్యాంకు వినియోగదారులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి గ్రామంలో డప్పు శిక్షణను ప్రారంభించిన ప్రజానాట్యమండలి

**జిల్లా సహాయ కార్యదర్శి ఎండి మహబూబ్ సాని**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో డప్పు శిక్షణ కార్యక్రమాన్ని ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యం.డి మహబూబ్ సాని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నిత్యం ప్రజల కోసం ప్రజల కష్టసుఖాలల్లో పాలు పంచుకుని నిత్యం ప్రజలను చైతన్యం చేస్తూ కళ కళ కోసం కాదు కళప్రజలకోసం అంటు ప్రజానాట్యమండలి పనిచేస్తుందని అన్నారు అంతేకాకుండా సమ సమాజంలో శ్రమైఖ్య జీవన సౌందర్యం వర్ధిల్లాలని అటువంటి మానవ సమాజం సాధనకు అవసరమయ్యే సంస్కృతి కార్యకలాపాలను ప్రజానాట్య మండలి చేపడుతుందని అంతేకాకుండా దేశ సమైక్యత, మతసామరస్యం, అభ్యుదయ భావాలకు కట్టుబడి కులం,మతం,భాష ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతు దోపిడి, పీడనాల రహస్యాలను నిర్భయంగా బయటపెడుతు ప్రజానాట్యమండలి పనిచేస్తుందని ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కాళ్లపై ఆసక్తి ఉన్న వారిని గుర్తించి వారికి డప్పుల శిక్షణ, పాటలశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కాళాకారులు కృష్ణయ్య,యం,డి అయాన్,కార్తిక్, కిరణ్, సురేష్, ఈశ్వర్, యం,డి ఖాసీం, యం, డి షబ్బీర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దకొత్తపల్లి విద్యార్థుల ప్రమాద ఘటనను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్



నాగర్ కర్నూల్ : నవంబర్ 11 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థుల పుస్తకాలు తీసు కురావడానికి మండల కేంద్రం పెద్ద కొత్తపల్లికి వెళ్లి ప్రమాదానికి గురైన విద్యార్థుల ఘటనపై కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్రంగా పరిగణించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెన్షన్ చేసి మండల విద్యాధికారికి షోకాస్ నోటిస్ జారీ చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కు కలెక్టర్ అదేశారు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలంను సస్పెండ్ చేస్తూ,మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డికి షోకాస్ నోటీసు జారీచేసినట్లు డి.ఈ.ఓ రమేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## టైర్ పేలీ ఆటో బోల్తా..
## ఇద్దర విద్యార్థుల పరిస్థితి విషమం





నాగర్ కర్నూల్ : నవంబర్ 11 ప్రజా జ్యోతి ఉపాధ్యాయులు చేయాల్సిన పని విద్యార్థులు చేసిన సంఘటనలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉండగా మరో ఇద్దరు విద్యార్థులు గాయాలతో బాధపడతున్నారు. ఈ ఘటన పెద్దకొత్త పల్లి మండల పరిధిలో చోటు చేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లాలోని పెద్ద కొత్తపల్లి మండలం సాతాపూర్ పాఠశాలలో చదువుతున్న శివ,సాయి,నాని, అశోక్, కార్తీక్ ఈ ఐదుగురు విద్యార్థులు పాఠశాల స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఆదేశాల మేరకు ఆటో తీసుకొని పెద్ద కొత్తపల్లి వెళ్లి పాఠ్యపుస్తకాలు తీసుకొని సాతాపూర్ వెళ్తుండగా ఆటోటైర్ పేలి ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు,మరోఇద్దరికి స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాలైన విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. ఇతర విద్యార్థుల ను 108లో నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు,ఏబీవీపీ నాయకులు ఆసుపత్రికి చేరుకొని పిల్లలతో పని చేయించడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

## జిల్లాలో విస్తృతంగా పోలీస్ తనిఖీలు

**శాంతి భద్రతలే ప్రాధాన్యం : డీఎస్పీ వెంకటేశ్వర్లు**



మహబూబ్ నగర్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): ఢిల్లీలో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు అప్రమత్త మయ్యారు. జిల్లాలోని రద్దీ ప్రాంతాలు, రవాణా కేంద్రాలు, మార్కెట్ యార్డులు, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ వంటి ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌లతో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే ప్రాధాన్యమని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని అన్ని ముఖ్య రహదారులపై పోలీస్ పహారా నిరంతరంగా కొనసాగుతుందని, ప్రతి స్టేషన్ పరిధిలో అప్రమత్త తనిఖీలు జరుగుతున్నాయని చెప్పారు. "రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఆటో స్టాండ్, షాపింగ్ మాల్స్, జనసంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు" అని డీఎస్పీ అన్నారు. అనుమానాస్పద వాహనాలు, బ్యాగులు, సైకిళ్లు లేదా వ్యక్తులు కనిపిస్తే తక్షణమే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. అపరిచిత వ్యక్తుల కదలికలపై జాగ్రత్తగా గమనించి శాంతి భద్రతల కాపాడడంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సైబర్ కేసుల పరిష్కారానికి దిశానిర్దేశాలు

**అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం**



మహబూబ్ నగర్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా ఎస్పీ దారవత్ జానకి ఆదేశాల మేరకు మంగళ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం ఆధ్వర్యంలో అన్ని సైబర్ వారియర్స్‌తో సమీక్షా సమావేశం జరిగింది. రాబోయే లోక్ అదాలత్ దృష్ట్యా, సైబర్ నేరాలకు సంబంధించిన పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, న్యాయపరమైన ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు. అయన ప్రత్యేకంగా పేర్కొన్న ముఖ్యాంశాలు ఇవి సంబంధిత కోర్టుల్లో రిఫండ్ ఆర్డర్ల కోసం రిక్విజిషన్ పిటిషన్లు సమయానికి, సక్రమంగా దాఖలు చేయాలి. "పుట్ ఆన్ హోల్డ్" కింద ఉన్న అర్హమైన కేసులన్నింటిలో బాధితులను పిలిపించి ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం నిర్బంధంగా చేయాలి. జిల్లా ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించడం, బాధితుల ఆర్థిక నష్టాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని రత్నం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్తో పాటు సైబర్ వారియర్స్ బృందం పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం

**డాక్టర్ యశోదబాయి**

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం**



కల్వకుర్తి, నవంబర్ 11( ప్రజా జ్యోతి ) : ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని మాహిత ఆసుపత్రి వైద్యురాలు యశోదబాయి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మహిత మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ శివరాం హజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఈ శిబిరం నిర్వహించామన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 400 మందికి ఆధునిక పరీకరాలతో రోగులను పరీక్షించి, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మర్చాల గ్రామస్తులు మాట్లాడుతూ ఉచిత సేవలందించిన మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్ సంతోష్ , మాజీ ఉపసర్పంచ్ మద న్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం,దున్న భాస్కర్ , కల్వకుర్తి మండల బిఆర ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, బిఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాం సర్కార్, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు వజ్ర లింగం, పలస జంగయ్య గౌడ్, తాండ్ర తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోళ్లు జరగాలి





### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి,నవంబర్ 11( ప్రజా జ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం
కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామ శివారులో ఉన్న బాలాజీ జిన్నింగ్ మిల్లును నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. అకాల వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని, రైతులకు సరైన మద్దతు ధర (ఎంఎస్‌పి) చెల్లింపులో పారదర్శకత ఉండాలని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం, చెల్లింపు ప్రక్రియలను సక్రమంగా నిర్వహించాలన్నారు. మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు అన్ని సదుపాయాలు అందేలా చూడాలని ఆయన సూచించారు. సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు మరియు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా కొనుగోలు ప్రక్రియ సాగేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. సీసీఐ అధికారులు మరియు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, జిన్నింగ్ మిల్లు అధికారులు ఉన్నారు.

### రైతులకు పారదర్శకంగా, చెల్లింపులు చేయాలి

కల్వకుర్తి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి): రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలి చెయ్యాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షించి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గాపాటించబడు తున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లో మరింత అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు ట్రాక్టర్ల మరియు లారీలు అందుబాటును సమీక్షించాలని అధికారులు సూచించారు. పంట తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపనతో రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ అధికారులు తహసీల్దార్ ఇబ్రహీం, సంజీవ్ యాదవ్, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

### క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

కల్వకుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో రాణించాలని. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల తెలంగాణ గిరిజన ఆశ్రమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 6వ గిరిజన జోనల్ స్థాయి క్రీడలను గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు, అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పోటీలు గెలవడం లేదా బహుమతులు అందుకోవడం కోసం కాకుండా, జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరణగా ఉండాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పాఠశాల స్థాయిలో మాత్రమే పరిమితం చేయకుండా, భవిష్యత్తులో కూడా క్రమంగా కొనసాగించాలని సూచించారు. క్రీడలు జీవితంలో ఎంతో ముఖ్యమైన భాగమని, అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. క్రీడాభ్యాసం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని, క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమేనని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్నేహభావాన్ని అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. నేడు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, మరింత సాధన చేసి విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, తహసీల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, పీఈటీలు, క్రీడా కారులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### పీఎం ధన్-ధాన్య పథకం అమలుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

నాగర్ కర్నూల్: నవంబర్ 11 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లాలో రానున్న 6 సంవత్సరాల పాటు పంట ఉత్పాదకత పెంచడం,పంటల మార్పిడి,సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించే విధంగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన అమలుకు పక్కాగా కార్యాచరణ వార్షిక ప్రణాళికను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.
పీఎం ధన్ ధాన్య కృషి యోజన అమలుకు వార్షిక ప్రణాళికపై మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
వ్యవసాయ,పశుసంవర్ధక,మత్స్య,పాడి పరిశ్రమ, ఉద్యాన శాఖలయందు కొనసాగుతున్న ప్రస్తుత అభివృద్ధి పనులు,పథకాల అమలు పై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేల సారవంతతను బట్టి రైతులు విభిన్న పంటలు వేసేలా ప్రోత్సహించడం,వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పాదకతను పెంచడం,దిగుబడులను అధికంగా సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక,ఉద్యానవన,నీటిపారుదల శాఖలు, బ్యాంకింగ్,తదితర 11 శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని జిల్లాలో ముందుకు తీసుకువెళ్లేలా కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.పీఎండీడీకేయూ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, గోదాముల నిర్మాణానికి సైతం అవకాశం ఉందని గోదాములు నిర్మించడానికి నాబార్డ్ ద్వారా 50% సబ్సిడీ రుణాలు వస్తున్నందున ఆసక్తి ఉన్నవారికి గోదాములు నిర్మించుకునేందుకు అధికారులు ప్రోత్సహించాలన్నారు.జిల్లా రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్లు ముందుండి,వ్యవసాయ రంగంలో జిల్లా ప్రగతి సాధించేందుకు దోహదపడాలని,రైతులు సాయిల్ హెల్త్ కార్డును తీసుకొని వాటికి అనుగుణంగా ఎలాంటి పంటలు వేయాలో వ్యవసాధికారుల సహకారంతో,ఒకే పంటపై ద్రుష్టి సారించకుండా వివిధ పంటలను సాగుకు ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశముందని అందుకు అనుగుణంగానే ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,మత్స్యశాఖ అధికారిణి డాక్టర్. రజిని,పశు సమర్థిక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, డైరీ డిడి సత్యనారాయణ రెడ్డి,నీటిపారుదలశాఖ అధికారి మురళి,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.